క్లుప్తంగా

ఉన్నతి ఇంటర్వ్యూలకు 78 మంది హాజరు

గంగవరం: ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ స్థానిక మండల పరిషత్ కార్యాలయం శుక్రవారం నిర్వహించిన ఉన్నతి ఇంటర్వ్యూలకు 78మంది హాజరైనట్టు ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఏపీఓ ప్రకాశ్ తెలిపారు. ×ఉన్నతి ద్వారా శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ కో–ఆర్డినేటర్ శ్యామ్ ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న వేతనదారుల కుటుంబాల్లో యువతీ ,యువకులకు వారి విద్యార్హతల ఆధారంగా ఉన్నతి టీం ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను శిక్షణకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. నీతిఅయోగ్ ఏబీఎఫ్ హేమామాధురి, పాల్గొన్నారు.

బాలామృతం పంపిణీ

కొయ్యూరు: బాలామృతం బలవర్ధకమైన ఆహారమని సీడీపీవో విజయకుమారి తెలిపారు. బంగారంపేట, పరదేశిపాకల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో విజయకుమారి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాధాన్యతను గర్భిణులు, బాలింతలకు వివరించారు. బాలామృతంతో తయారుచేసిన కేక్‌ను కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు.

జాతర కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం విడుదల చేస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు తదితరులు

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): మండలంలోని గుంటసీమ పంచాయతీ కేంద్రంలో ఈనెల 18న నిర్వహించనున్న జంగమయ్య జాతర ఉత్సవ కరపత్రాన్ని సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జంగమయ్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రేమానందం, సింహాచలం, తిరుపతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సామాజిక భవనం ప్రారంభం



సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ సుమాంజలి, సర్పంచ్ చిన్నబాబు

అరకులోయ రూరల్: సుంకరమెట్ట పంచాయతీ కేంద్రంలో ఎంపీ గ్రాంట్ నిధుల నుంచి రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన సామాజిక భవనాన్ని వైస్ ఎంపీపీ కొర్రా సుమాంజలి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఎంపీ గ్రాంట్ నిధులతో సామాజిక భవనం నిర్మించామని, గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ మాధవికి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ చిన్నబాబు, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు సుమిత్ర, నాయకులు గాసి, ప్రసాద్, బోడన్న తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, నాయకులు

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ఆవరణలో మానవ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ చటారి జానకమ్మ మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ప్రాంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగులు, కార్యాలయానికి వచ్చే వారి సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. దీనిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, ఎంపీడీవో జయ ఉమా, వెలుగు ఏపీఎం సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పదికి పక్కా ప్రణాళిక

- విద్యార్థుల ఒత్తిడి దూరం చేసేందుకు చర్యలు
- ప్రత్యేక తరగతుల నిర్వహణ
- ఈ నెల 18 నుంచి పరీక్షలు



ప్రత్యేక తరగతిలో పదో తరగతి విద్యార్థినులు

ముంచంగిపుట్టు: విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో ముఖ్యమైన దశ. విద్యార్థి పదిలో సాధించిన మార్కులు భవిష్యత్తును నిర్ణయించేందుకు ఉపయోగపడతాయి. ఈ నెల 18వ తేది నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదలు కానున్నాయి. పదో తరగతిలో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తమ ఫలితాలు పొందేలా ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే పక్కా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నారు. చదువులో వెనుకబడిన, మధ్యస్థ, మెరుగైన విద్యార్థులను విభజించి అందరూ సమాన స్థాయికి చేరేలా ప్రత్యేక బోధనను అందిస్తున్నారు.

ఒత్తిడిని దూరం చేసేందుకు చర్యలు

విద్యార్థులు మొట్టమొదటిగా పబ్లిక్ పరీక్షలను ఎదుర్కొంటున్న సమయంలో కాస్త భయంతో ఒత్తిడికి లోను అయ్యే ఆస్కారం అధికంగా ఉండడం సహజం. దీంతో గతంలో చదివిన విషయాలు మరిచిపోయే అవకాశం ఉంటుంది. ప్రాథమిక అంశాలనూ బోధిస్తూ, పబ్లిక్ పరీక్షలు అంటే భయాన్ని వీడాలనే విషయాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థులను ఏ,బీ,సీ,డీ బృందాలుగా విభజించి, విద్యార్థుల హాజరు, చదివిన, చదువుతున్న అంశాలను పరిశీలిస్తూ,వారు మెరుగుపడేలా శ్రద్ధ తీసుకుంటున్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహణ

ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నారు. చదివిన అంశాలు గుర్తుండేలా ప్రతి వారం పరీక్షలు నిర్వహిస్తున్నారు. తద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించేందుకు అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రత్యేక కాల నిర్ణయ పట్టిక వేసుకుని వారంలో అన్ని సబ్జెక్టుల పరీక్షలు రాసేలా చూస్తున్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో కలిగే లాభాలను విద్యార్థులకు వివరిస్తూ ఉత్సాహాన్ని నింపుతున్నారు.

జిల్లాలో 12,051 మంది విద్యార్థులు

అల్లూరి జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 12,051మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 65 కేంద్రాలు ఏర్పాటు చేశారు. పాడేరు డివిజన్‌లో–40, రంపచోడవరం డివిజన్‌లో–25 కేంద్రాలు ఉన్నాయి. 10,986 మంది పదో తరగతి రెగ్యులర్ ,1,065 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

పక్కా ప్రణాళిక అమలు



ఉపాధ్యాయుల సూచనల మేరకు చదువుతున్నాం.ఏ రోజు చదివినవి ఆరోజే పరీక్షలు రాసేస్తున్నాం. వారం రోజుల పాటు చదివిన విషయాలు గుర్తుండేలా స్వయంగా పరీక్ష చేసుకుంటున్నాను. ఉపాధ్యాయుల ప్రణాళికను పక్కా అమలు చేస్తూ చదువుతున్నాను. పదిలో మంచి మార్కులే లక్ష్యం.

– నాయకం నందిని, పదో తరగతి విద్యార్థి, బాలికల పాఠశాల–2, ముంచంగిపుట్టు

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ



పదోతరగతి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలు, విద్యార్థులు చదువుతున్న తీరు తదితర అంశాలపై తరుచూ సమీక్షలు నిర్వహిస్తున్నాం.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. చదువులో వెనుకబడిన విద్యార్థులపైనా శ్రద్ధ తీసుకుంటున్నాం.

– లక్ష్మి, హెచ్‌ఎం, బాలికల పాఠశాల–1, ముంచంగిపుట్టు

ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థినులకు సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎస్టీ కమీషన్ సభ్యురాలు లిల్లి , ఏటీడబ్ల్యువో రజని



ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులతో విద్యార్థులు, చిత్రంలో ఎంఈవో బాలాజీ, పీఆర్‌టీయూ సభ్యులు



విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు



చింతపల్లిలో విద్యార్థులుక పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

సాక్షి,పాడేరు/అనంతగిరి/కొయ్యూరు/చింతపల్లి రూరల్: జిల్లాలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్‌లను వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ స్వచ్ఛంద సంస్థ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. ప్రణాళికబద్ధంగా చదవి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పాడేరులోని గుత్తులపుట్టు, దిగుమోదాపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు డాక్టర్ వైఎస్సార్‌టీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు తెడబారికి సురేష్‌కుమార్ సమకూర్చిన పరీక్ష సామగ్రిని ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ సురేష్ అందజేశారు. అనంతగిరిలో పీఆర్‌టీయూ నేతలు విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. మోహన్, ప్రియదర్శిని, నగేష్, వెంకటరమణ, సురేష్ పాల్గొన్నారు. కొయ్యూరులోని డౌనూరు ఆశ్రమ పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ తరఫున ఉపాధ్యాయుడు జేవీ గిరిబాబు విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. టీచర్లు బెనర్జీ, అప్పారావు పాల్గొన్నారు. చింతపల్లిలో చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ రమణ విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. హెచ్‌ఎంలు సింహాచలం, కొండలరావు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో వీరసాయిబాబు

చింతపల్లిరూరల్: మండలంలోని కొత్తపాలెం పంచాయతీ కిన్నెర్ల గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటుచేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీవో వీరసాయిబాబు వైద్య శిబిరాన్ని సందర్శించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యులు సంతోష్‌కుమార్, సాయికృష్ణ, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్, నాయకులు బెన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

వీఆర్ పురం: సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి రేఖపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు అందచేశారు. రేఖపల్లి గ్రామానికి చెందిన గోలి పెదవెంకటేశ్వర్లు, కూనవరం గ్రామానికి చెందిన సింగడాల శ్రీనివాస్‌లకు వైద్యపరంగా శస్త్రచికిత్సలు జరిగాయి. కాగా వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా వారికి ప్రభుత్వం నగదును మంజూరు చేసింది. ఆయా చెక్కులను ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ బాధితులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. మండల పార్టీ కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ కన్వీనర్ పి.గోపాల్, జేసీఎస్ మండల ఇంచార్జ్ బి. సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ ఎం.గంగులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సర్పంచులు పి.రామారావు, ఎం.బాలరాజు, నాయకులు కాంతారావు, వీర్రాజు, నరేష్, బాలాజీ, ఉమామహేశ్వరరావు, గౌతమ్, జయరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



గంగవరంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి



చట్టిలో రహదారికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ అమల



లాగరాయిలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి



టేకుబాకలో రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న నాయకులు

గంగవరం/చింతూరు/రాజవొమ్మంగి/కూనవరం: రంపచోడవరం నియోజకవర్గంలోని గంగవరం, చింతూరు, రాజవొమ్మంగి, కూనవరం ప్రాంతాల్లో రహదారి నిర్మాణ పనులకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలనలోనే శివారు గ్రామాల్లోనూ మౌలిక సౌకర్యాల కల్పన జరుగుతోందన్నారు.గిరిజనుల ఏళ్ల నాటి రహదారుల కల సాకారమైందన్నారు. ఇందులో భాగంగా గంగవరం మండలంలోని మొల్లేరు, నెల్లిపూడి గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి జరిని భూమిపూజ కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు రామతులసి, గంగాదేవి, కో–ఆప్షన్ సభ్యుడు కె.ప్రభాకర్, ఎంపీటీసీ ఎం.వెంకటలక్ష్మి , సర్పంచులు కె.లక్ష్మి, ఎస్.మరిడమ్మ, పి.రమణమ్మ, కామరాజు దొర, శివదొర, బి.రామలక్ష్మి , మల్లికార్జున దొర, కె.అక్కమ్మ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, నాయకులు కుమార్, భానుమూర్తి, బాబ్జి, మహేష్, వీరరాఘవ రెడ్డి, బాబీ, శివ, చిన్నా, రామకృష్ణ, మండల ఇంచార్జ్ రఘునాథ్ కార్యకర్తలు పాల్గొన్నారు. చింతూరు మండలంలోని చట్టిలో ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణం కోసం ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చుడు మురళీ, ఎంపీపీ సవలం అమలు శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు టి.నాగమణి, సర్పంచ్‌లు ఆర్.భద్రమ్మ, ఎం.నాగార్జున, కె.అరుణకుమారి, మండల పార్టీ కన్వీనర్ రామలింగారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ కృష్ణ, నాయకులు రామయ్య, రాంబాబు, జిలానీ, వీరయ్య, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి రఘు పాల్గొన్నారు. రాజవొమ్మంగి మండలం పలు చోట్ల జరిగిన రహదారుల నిర్మాణ పనులకు మండల పార్టీ అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు ఎం.గణలక్ష్మి, కె.వెంకటలక్ష్మి, ఎ.శుభలక్ష్మి, శివ, మురళీకృష్ణ , నాయకులు వెంకటరమణ, దుర్గాప్రసాద్, వీరబాబు, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు. కూనవరం మండలంలోని టేకుబాక, చినార్కూరు తదితర ప్రాంతాల్లో రోడ్ల పనులకు ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ శంకుస్థాపన చేశారు.సర్పంచ్‌లు ఎస్.ముత్తమ్మ, ఎస్.అభిరామ్, కె.లక్ష్మి, ఎంపీటీసీ ఎం.నాగరాణి, ఉపసర్పంచ్ రాము, వ్యవసాయ మండల కమిటీ చైర్మన్ పూర్ణానందం, నాయకులు దివాకర్, గుజ్జాబాబు, భరతమూర్తి, పాపారావు, శేఖరు, నవీన్, వీర్రాజు వెంకట్రావ్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



సింధిపుట్టులో పనులు పరిశీలిస్తున్న ఏపీవో అప్పలనాయుడు

పెదబయలు: మండలంలోని అడుగులపుట్టు పంచాయతీ సింధిపుట్టు గ్రామంలో జరుగుతున్న టెర్రసింగ్ ఉపాధి పనులను ఉపాధి ఏపీవో అప్పలనాయుడు శుక్రవారం పరిశీలించారు. వేతనదారులు సమయపాలన పాటించి ఎక్కువ పని చేస్తే ఎక్కువ వేతనం పొందే అవకాశం ఉందన్నారు. సింధిపుట్టు గ్రామ వేతనదారులు రూ.272 వస్తుందన్నారు.పనులకు వచ్చే వేతనదారులు ఒకరి బదులుగా మరొకరు చేయడానికి వీలులేదన్నారు. ప్రతి వారం వేతనాలు అందేలా చూడాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి సిబ్బంది టీఏ మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే వైఎస్సార్‌సీపీ విజయం



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, తదితరులు



కొత్తూరులో పర్యటిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు స్వామి తదితరులు



మాలివలసలో పర్యటిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మత్స్యపురంలో గిరిజనులతో పార్టీ శ్రేణులు



అంబపడలో ప్రచారం చేస్తున్న నాయకులు



ముంచంగిపుట్టులో మాట్లాడుతున్న నాయకుడు జయదేవ్



చుంచుపూడిలో పర్యటిస్తున్న నాయకులు

అరకులోయ రూరల్/డుంబ్రిగుడ (అరకులోయ టౌన్)/ అనంతగిరి/ ముంచంగిపుట్టు/హుకుంపేట/ పెదబయలు/చింతపల్లి రూరల్: అరకు, పాడేరు నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకుల ఆధ్వర్యంలో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం విస్తృతంగా జరుగుతోంది. ఇందులో భాగంగా పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఐదేళ్లలో అమలుచేసిన సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో మరెక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు వివిధ సంక్షేమ పథకాలను అమలుచేశారన్నారు. మన్య ప్రాంతం అభివృద్ధి పథంలో పరుగులెడుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. అరకులోయలోని చినలబుడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, సర్పంచ్ భాస్కర్, నాయకులు శెట్టి అప్పాలు, వెంకటరావు, సుంక్ర, రాంబాబు, రామ్మూర్తి, కుమారి, నౌబో, నగేష్, అప్పలస్వామి, రామరావు తదితరులు పాల్గొన్నారు. డుంబ్రిగుడలో మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్, ఎంపీటీసీ సభ్యులు బి.రామారావు, తునాథ్ పరశురామ్, నాయకులు సద్దు, శోభన్, నాయుడు, శుత్రఘ్న, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు. అనంతగిరి మండలంలో జరిగిన కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, సర్పంచ్‌లు సన్యాసిరావు, సింహాద్రి, నాయకులు లక్ష్మణ్‌రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ముంచంగిపుట్టులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జయదేవ్, గంగాధర్, బాబూరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కొండలరావు, నేతలు పద్మరావు, మోహన్, సన్యాసిరావు, రామ్మూర్తి, రాంప్రసాద్, పులిరాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు. రంగబయలు, వనుగుమ్మ ప్రాంతాల్లో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం శనివారం నిర్వహించనున్నట్టు ఎంపీపీ అరిసెల సీతమ్మ చెప్పారు.హుకుంపేట మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, ఎంపిటీసీలు కిల్లో మీనా, సర్పంచ్ బొంజుబాబు, నాయకులు సింహాచలం, ధర్మయ్యదొర, సాంబ, సింహాచలం,శివాజి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. పెదబయలులో జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంగాభవానీ, కన్వీనర్ అజయ్‌కుమార్, ధనలక్ష్మి, నవీన, కనకరాజు, సర్పంచ్‌లు రవిశంకర్, బాలయ్యదొర, మాధవరావు తదితరులు పాల్గొన్నారు. చింతపల్లి మండలంలోని జరిగిన కార్యక్రమంలో నాయకులు కొత్తన్నదొర, సోమరాజు,ఈశ్వరరావు, సావిత్రి, రమణ,నాగ మురళి, కృష్ణ, పండు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: రేషన్‌ను సక్రమంగా సకాలంలో పంపిణీ చేయాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జీసీసీ డీఎం, డివిజనల్ సప్లై అధికారి, విద్యాశాఖ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పీఓ సూరజ్ గనోరే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17వ తేదీ వరకు లబ్ధిదారులకు రేషన్ సరఫరా చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.అబుషలోము, జిసిసి డీఎం జి. పార్వతీశ్వరరావు, డివిజనల్ సివిల్ సప్లై అధికారి సి. శ్రీహరి, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, తహసీల్దార్ ఎ. కృష్ణ జ్యోతి, ఏవి. రమణ, ఎటీడబ్ల్యూవో రామ తులసి, సీడీపీవో సంధ్యారాణి, డీటీ రామకృష్ణ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏడుగురు గైర్హాజరు

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల కేంద్రంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు శుక్రవారం ఏడుగురు గైర్హాజర్ అయినట్టు ప్రిన్స్‌పాల్ / చీఫ్ సూపరింటెండెంట్ సలోమి తెలిపారు. కెమిస్ట్రీ –2 పేపర్‌కు ఐదుగురు, మేథమెటిక్స్ బ్రిడ్స్ కోర్సుకు ఇరువురు హాజరుకాలేదన్నారు. మొత్తం మీద 220 మంది పరీక్ష రాయాల్సివుండగా 213 మంది మాత్రమే పరీక్ష రాసినట్టు చెప్పారు. కాగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాజవొమ్మంగిలో శుక్రవారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఎటువంటి అవకతవకలకు వీలు లేకుండా ఇంటర్ బోర్డు తీసుకొన్న అనేక చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.

లైసెన్స్ లేని తుపాకీలు అప్పగించండి

జి.మాడుగుల: అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు జి.మాడుగుల పోలీస్‌స్టేషన్ పరిధిలో కలెక్టర్ అనుమతి లేకుండా తుపాకులు, నాటు తుపాకులు, ఆయుధాలు కలిగి ఉండే తక్షణమే స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా కలిగి ఉన్న తుపాకులను అప్పగించని వారిపై చట్టపరమైన చర్యలతో 10సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని ఆయన హెచ్చరించారు.

అప్రమత్తంగా ఉండాలి

చింతపల్లిరూరల్: తహసీల్దార్ టి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీవో వీరసాయిబాబు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.